# Telephone conversation between Prime Minister and the President of Russian Federation

July 02, 2020

# ప్రధాని, రష్యా సమాఖ్య అధ్యక్షుడి మధ్య టెలిఫోన్ సంభాషణ

జూలై 02, 2020

ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జూలై 2, 2020న రష్యా సమాఖ్య అధ్యక్షుడు మాన్య శ్రీ వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు.

రెండో ప్రపంచ యుద్ధంలో విజయం సాధించి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా జరుగుతున్న విజయోత్సవ వేడుకలు, రష్యా రాజ్యాంగ సవరణలను విజయవంతంగా పూర్తి చేయడంపై అధ్యక్షుడు పుతిన్‌ను ప్రధాని అభినందించారు.

భారత్, రష్యా ప్రజల మధ్య స్నేహసంబంధాలకు గుర్తుగా జూన్ 24, 2020న మాస్కోలో నిర్వహించిన సైనిక పరేడ్‌లో భారత బృందం పాల్గొన్న విషయాన్ని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

విశ్వమహమ్మారి కోవిడ్-19 ప్రతికూల పరిణామాలను చక్కదిద్దేందుకు రెండు దేశాలు చేపడుతున్న ప్రభావవంతమైన చర్యలను ఇద్దరు నాయకులు సమీక్షించారు. కోవిడ్ అనంతరం ప్రపంచం ముందుకు వచ్చే సవాళ్లను కలిసికట్టుగా ఎదుర్కొనేందుకు భారత్-రష్యా మధ్య సన్నిహిత సంబంధాల ప్రాధాన్యతపై ఇద్దరు నాయకులు అంగీకారానికి వచ్చారు.

ద్వైపాక్షిక పరిచయాలు, సంప్రదింపుల ప్రక్రియల గతిని ఈ ఏడాది భారత్‌లో జరిగే వార్షిక ద్వైపాక్షిక శిఖరాగ్ర సదస్సుకు దారితీసేలా చూడాలని వారు అంగీకరించారు. ద్వైపాక్షిక శిఖరాగ్ర సదస్సుకు అధ్యక్షుడు పుతిన్‌కు స్వాగతం పలికేందుకు ప్రధాని ఆసక్తి వ్యక్తం చేశారు.

ఫోన్ చేసినందుకు ప్రధానికి అధ్యక్షుడు పుతిన్ ధన్యవాదాలు తెలిపారు. రెండు దేశాల మధ్య అన్ని రంగాల్లో ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు.

**న్యూఢిల్లీ**
**జూలై 02, 2020**

DISCLAIMER : This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.